సిద్దిపేట సంగారెడ్డి మెదక్
బుధవారం 04-3-2026 పేజీలు : 08



## విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం 30శాతం నిధులు కేటాయించాలి



- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టి రాజేష్

మిగతా 3లో...

# రంగు పడింది..



## జిల్లాలో ఘనంగా హోలీ సంబరాలు





మెదక్, మార్చి 3 :

ఆనందాల కేరింతలు, యువకుల నృత్యాలు, చిన్నారుల చిద్విలాసాల మధ్య రంగుల హరివిల్లుగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా హోలీ సంబురాలు జరుపుకున్నారు. జిల్లాలో ఉదయం నుంచే గ్రామాల నుంచి పట్టణాల వరకు హోలీ సందడి కనిపించింది. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కౌన్సిల్, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు అన్ని వర్గాల ప్రజలు వేడుకల్లో భాగస్వాములయ్యారు. జిల్లా కేంద్రంలో వివిధ వాడల్లో డీజే సౌండ్ల మధ్య నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యువకులు బైక్‌లపై తిరుగుతూ రంగులు చల్లుకోవడంతో సందడి వాతావరణం ఏర్పడింది.

లోపలి పేజీల్లో

విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా

## భాషా నైపుణ్యాలు పెరుగుతాయి

ఇస్మాలప్ప ప్రముఖ న్యాయవాది

7 లో..



## సిఎం సమావేశంలో మెదక్ కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ) మార్చి 03 : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజా పాలన - - ప్రగతి ప్రణాళిక" అమలుపై హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జిల్లాల కలెక్టర్లతో జరుగుతున్న సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు.సచివాలయంలో కలెక్టర్ల సదస్సు. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు సమావేశంలో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు .గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి.

మిగతా 6లో...



# విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం 30%శాతం నిధులు కేటాయించాలి

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి**

**- ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టి రాజేష్**




**జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్):** ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జహీరాబాద్ లో ఎమ్మెల్యే కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ నర్సింలు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. రాజేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగానికి కావాల్సిన నిధులు కేటాయించకపోవడంతో ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యల వలయంలో కొట్టు మిట్టాడుతున్నాయి అన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 30% శాతం నిధులు కేటాయించాలి కానీ గతంలో అరకొర నిధులు మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు .ఈ సంవత్సరం 2026- 2027 బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30%శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. గతంలో రాష్ట్రీయ విశ్వవిద్యా లయాలలో విద్యార్థి సంఘాల మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విశ్వవిద్యాలయలలో ఎన్నికలను రద్దు చేసింది కాబట్టి ఇప్పుడు మరల విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఈ సమావేశాలలో చర్చించి ఎన్నికలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. విద్యార్థులు తమ సమస్యలు చెప్పుకోవడానికివిద్యాశాఖమంత్రిలేకపోవడంరాారుణమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రినీ నియమించే విధంగా చర్చలు జరపాలని కోట్లాది సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు స్కాలర్సిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులు మరల రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇబ్బందులకు గురి కాకుండా ఈసారైనా ప్రభుత్వ విద్యారంగానికి 30% శాతం నిధులు మంజూరు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి బలోపేతానికి కృషి చేసేలాగా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు అభి ,హరీశ్, రిషి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ భూ అక్రమ దందాదారులపై చర్యలు తీసుకోవాలే జిల్లా కలెక్టర్ గారు

**- కొండాపూర్ 144 సర్వేనెంబర్ భూమిపై కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**

**- ప్రభుటికల్గా భూమి 22 ఏ ప్రకారం ప్రభుత్వ భూమిగా 144 సర్వేనెంబర్ నిర్ణయించడం తో**

**- కొంతమంది అధికారుల అండదండలతో యదేచ్చగా కబ్జా చేసి నిషేధిత జాబితాలో ఉన్న భూమిని సాగు చేస్తున్నారు**

**- జిల్లా కలెక్టర్ గ్రామస్తులకు న్యాయం చేయకపోతే త్వరలోనే కలెక్టరేట్ ముట్టడిస్తామని ప్రజలు**



**మనోహరాబాద్, మార్చ్ 03 ( ప్రజా జ్యోతి ):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామానికి అనుకొని ఉన్న 144 సర్వే నెంబర్ 11 ఎకరాల 37 గుంటల భూమిని కొంతమంది బుక్ కబ్జాకు పాల్పడుతున్నారు. 2021 సంవత్సరంలో ప్రభుత్వ భూమిగా ఏర్పడ్డ భూమిని కార్యకత భూమితో దొరల పేరుతో ఉన్న ఈ భూమిని అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పనిచేసిన ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మనోహర తాసిల్దార్ అయిన బిక్షపతికి ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ భూమి అనుకున్న వ్యక్తుల పేరుతో అప్పటిదాసిల్దార్ బిక్షపతి భూమి రిజిస్ట్రేషన్ చేశారు. ఇలా కొంతకాలంగా బినామీల పేరుతో డాక్యుమెంట్లు సృష్టించే ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. కానీ ఇప్పుడు 22 ఏ ప్రకారం ప్రాపర్టీ ప్రాపర్టీ ల్యాండ్ గా గత కలెక్టర్ రాహుల్ రాజ్, ఎలాంటి రిజిస్ట్రేషన్లు కాకుండా అమ్మకాలు జరగవద్దని 144 సర్వే నంబర్ గల భూమి ని నిషేధిత జాబితాలో చేర్చారు. ఇప్పుడు మళ్లీ అక్రమ అక్కులు ఇందులో జెసిపి రానున్న రోజుల్లో రానున్న రోజుల్లో ఖమ్మంలో జరిగిన భూదాన్ భూముల విషయమే ఇక్కడ జరుగుతుందా అన్న విషయంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు యంత్రాలతో ల్యాండ్ డెవలప్మెంట్ చేస్తూ గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కొండాపూర్ గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలపై శ్రద్ధతో 144 సర్వే నెంబర్లు ఉన్న భూమి పదకొండు ఎకరాల 37 గుంటల భూమిని గ్రామానికి కాకుండా ప్రభుత్వ ఆధీనంలో కి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రాయికోడ్‌లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహణ

**రాయికోడ్ మార్చి 03 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో హోలీ పండుగను మంగళవారం ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు, యువత రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు రంగుల మయం అయ్యాయి.ఈ సందర్భంగా యువకులు సంగీతానికి నృత్యాలు చేస్తూ పండుగను సందడిగా మార్చారు. మహిళలు, వృద్ధులు కూడా పరస్పరం అభినందనలు తెలియజేసుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



# ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు

**- బిజెపి నాయకుడు పాలింకర్ సంతోష్**



**జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్):** హిందూ పండుగలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోలీ. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ జరుపుకునే ఈ పండగ స్నేహానికి సమా నత్వానికి ప్రతీక. ఈ ఏడాది మార్చి 4వ తేదీన( ఈరోజు ) జరుపుకోనున్న ఈ హోలీ కేవలం రంగుల ఆట మాత్రమే కాదు. దీని వెనక గొప్ప పురాణ చరిత్ర సామాజిక ప్రాముఖ్యత వసంత కాలపు ఆహ్వానం దాగి ఉన్నాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ వేడుకను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. హోలీ చరిత్ర విశిష్టత : హిందూ క్యాలెండర్ ప్రకారం.. పాల్గొన మాసంలోని పౌర్ణమ రోజున హోలీ పండుగలు జరుపుకుంటారు. చలి కాలం ముగిసిన, వేసవి కాలం ప్రారంభమయ్యే వసంత కాలంలో ప్రకృతి కొత్త చేగులతో కళకళలాడు తున్నప్పుడు ఈ రంగుల పండుగ వస్తుంది. హోలీ జరుపుకోవడానికి ప్రధాన కారణం భక్త ప్రహ్లాదుని కథ. హిరణ్య కాశివుడు అని రాక్షస రాజు తన కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణు మూర్తిని పూజించడం సహించలేక పోతాడు. ప్రహలదుడిని చంపడానికి అనేక ప్రయత్నాలు చేసి విఫల మైన తర్వాత.. తన సోదరి హోలీక లి సహాయం కోరుతాడు. హోలికకు అగ్నిలో కాలకుండా ఉండే వరం ఉంటుంది. ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకొని మంటల్లో దూకుతుంది. కానీ.. విష్ణు మాయ వల్ల దైవ చింతనంలో ఉన్న ప్రహల్లాదుడు సురక్షితంగా బయటపడతాడు. రాక్షస గుణశీ ఉన్న హోలీ మంటల్లో కాలిపోతుంది. ఈ విధంగా చెడుపై మంచి గెలిచిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ లి హోళిక దహనం చేస్తారు. దీనికి మనం కాముని పున్నమ్ అని అంటాము అని బిజెపి నాయకుడు పాలెం కార్ సంతోష్ అన్నారు.

# మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్):** సోమవారం సాయంత్రం జహీరాబాద్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మున్సిపల్ కమిషనర్ ఌ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పారిశుద్ధ్యం, మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి. నూతనంగా జహీరాబాద్ మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రానున్న రంజాన్ పర్వదిన సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని, ముఖ్యంగా ప్రార్థన మందిరాల వద్ద పరిశుభ్రత, ప్రత్యేక వీధి దీపాలు ఏర్పాటు, రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని , అదేవిదంగా పెండింగ్ టాక్స (బకాయిలను) వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జైతు రామ్, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ లు తంజీమ్, గౌస్ గోరి, జాకీర్, జాహేద్ అలీ, మహిపాల్ యాదవ్, దీపక్, మాజీ కౌన్సిలర్ లు నామ రవికిరణ్ , అబ్దుల్లా, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వధర్మమే సంపూర్ణ రక్ష

- మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి
- జహీరాబాద్ చేరుకున్న రథయాత్ర
- అడుగడుగునా నీరాజనం
- ఘనంగా స్వాగతం పలికిన పట్టణ భక్తులు





**జహీరాబాద్, మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్ ):** నియోజకవర్గ న్యాల్‌కల్ మండల్ భారతీయ సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలని, మన ధర్మమే మనకు రక్షణగా ఉంటుందని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహా మండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ అన్నారు. బర్దిపూర్ ఆశ్రమ వ్యవస్థా పకులైన శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్ర--పల్లకి సేవ రథయాత్ర ఆరవ రోజైన మంగళవారం ఉదయం 6 గంటలకు హద్నూర్ నుంచి బయలుదేరి న్యామతాబాద్, చౌరస్తా గంగ్వార్, బంగ్లా మీర్జాపూర్, కొత్తూర్, బీదర్ క్రాస్ రోడ్ గ్రామాల మీదుగా రాత్రికి జహీరాబాద్ కైలాసగిరి శివాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా పీఠాధిపతులు భక్తులకు ప్రవచనామృతాన్ని అందించారు. భారతీయ సనాతన ధర్మం గొప్పదని, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఇతర సంస్కృతులను అనుసరించడం సముచితం కాదని, మన ధర్మమే మనకు నిజమైన రక్షణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. మనిషి పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి దశలోనూ భారతీయ సంస్కృతి, సంప్రదాయా లు అణువణువునా నిండి ఉన్నాయని చెప్పారు. విదేశీ సంస్కృతిని అతి ఉత్సాహం తో అనుసరించడం అనేది మంచి పద్ధతి కాదని తీవ్రంగా మండిపడ్డారు. మన మూలా లను మరిచిపోకుండా సనాతన విలువలను కాపాడుకోవాలని సూచించారు. పాదయాత్ర భక్తులకు కొత్తూర్, జహీరాబాద్ లలో డాక్టర్. శరణప్ప, నర్సింహారెడ్డి, అల్లాడి నరసింహులు, రాజయ్య బెజగం, సాయిరెడ్డి విఠల్ రెడ్డి, నామరవి కిరణ్, బిర్నెల్లి విద్యాసాగర్ తదితరులు ఏర్పాట్లను చేశారు.

## బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**సదాశివపేట మార్చి 3 ప్రజాజ్యోతి:**

పట్టణంలోని గొల్ల కేరి లోని బాయ్స్ యూత్ గౌరవ అధ్యక్షుడు మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను డీజే ఆటపాటలతో రంగురంగుల రంగులు పూసుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో అధ్యక్షుడు గుజ్జరి నర్సింలు. ఉపాధ్యక్షులు గణపురం చంద్రశేఖర్. కార్యవర్గ సభ్యులు పట్లోళ్ల వీరు. నాగు. విజయ్ యాదవ్. శివకుమార్ .అంబదాస్. సతీష్. అంజి. చెన్నప్ప. శ్రీనివాస్ .మోహన్. తదితరులు.



# ఘనంగా విశ్వశాంతి పాఠశాలలో హోలీ సంబరాలు

- రంగుల హరివిల్లు.. హృదయాల కలయిక హోలీ- చెడుపై మంచికి సంకేతమైన పండుగ
- వసంత ఋతువు ఆహ్వానించే ఆనంద వేడుక- రంగులతో రగిలే స్నేహ బంధాలు
- సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనం- పర్యావరణ హితంగా హోలీ పండుగ జరుపుకోవాలి
- కరస్పాండెంట్ బి.విజయ్ కుమార్







**జహీరాబాద్, మార్చ్ 3(ప్రజా జ్యోతి న్యూస్):**

కోహిర్ మండల కేంద్రంలో విశ్వశాంతి పాఠశాలలో కరస్పాండెంట్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. మండల ప్రజలకు విద్యార్థుల తల్లిదండ్రులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో హోలీ పండుగకు విశిష్ట స్థానం ఉంది. రంగుల సందడితో, నవ్వుల హర్షధ్వను లతో, స్నేహాల మాధుర్యంతో నిండిన ఈ వేడుక వసంత ఋతువుకు స్వాగతం పలుకు తుందని పేర్కొన్నారు. ప్రకృతి కొత్త ఆకులతో కళకళలాడే సమయాన, మనుషుల హృదయాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపే పండుగే హోలీ అని తెలియజేశారు. హోలీకి ఉన్న ఆధ్యాత్మిక నేపథ్యం ప్రజల్లో నమ్మకాన్ని, భక్తిని పెంపొందిస్తుంది. సత్యం, భక్తి, ధర్మం చివరికి విజయం సాధిస్తాయనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని వివరించారు. హోలీ ముందు రాత్రి చేసే అగ్నివేడుక చెడును దహనం చేసిన సంకేతంగా భావిస్తారు. మరుసటి రోజు రంగులతో ఒకరినొకరు అలంకరించు ఉత్సాహంగా మారుస్తాయి. ఈఆనందవేడుకలో జాగ్రత్తఅవసరం. రసాయన పదార్థాలు కలిగిన రంగులు చర్మానికి, కళ్లకు హానికరం, సహజ పదార్థాలతో తయారైన రంగులు వినియోగించడం ఆరోగ్యకరం. నీటిని అధికంగా వృథా చేయ కుండా, ఇతరు లకు ఇబ్బంది కలగకుండా పండుగ జరుపు కోవడం సమాజ బాధ్యతగా మారాలని అన్నారు. హోలీ కేవలం రంగుల ఆట కాదు, మనసుల మధ్య ఉన్న గోడలను కూల్చే వేడుక, ప్రేమ, ఐక్యత, సహనం వంటి విలువ లను గుర్తు చేసే పండుగ, రంగులు ఎంత వైవిధ్యంగా ఉంటాయో, మన జీవితం కూడా అంతే రంగులమయంగా ఉండాలని సూచించే సందేశమే హోలీ. ఆనందానికి ప్రతీకగా నిలుస్తుంది ఈ పండుగలో వయస్సు, వర్గం, భేదం అనే తేడాలు ఉండవు, పిల్లలు నుంచి పెద్దల వరకు అందరూ కలిసి రంగులు వేసుకుంటారు. గత విభేదాలు మరిచి కొత్తగా స్నేహ హస్తం చాచి శుభాకాంక్షలు చెప్పు కోవడం హోలీ ప్రత్యేకత. ఇంటింటా స్వీట్లు తయారు చేసి పంచుకోవటం బంధువులు కలుసుకోవడం సామాజిక బంధాలను మరింత బలపరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో హోలీకి ప్రత్యేక ఉత్సాహం కనిపి స్తుంది. యువత డోలుమోగిస్తూ ఊరంతా సంబరాలు చేస్తున్నారని మనస్ఫూర్తిగా అభినంది స్తున్నారు. పట్టణాల్లో కూడా కాలనీల్లో, వీధుల్లో సమూహంగా వేడుకలు నిర్వ హిస్తారు. సంగీతం, నృత్యాలు పండుగ వాతావరణాన్ని మరింత ప్రతి సంవత్సరం ఉత్సాహంగా జరుపుకోవాలనిపేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు జ్యోతి, అనిత, సునీత, ఆస్మా, సనా, యాస్మిన్, మమత, పాఠశాల సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

# రంగుల హోలీ ఆనంద కేళి జిల్లా కలెక్టరేట్లో అధికారుల సంబరాలు





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 03: 2026:**

జిల్లా కలెక్టరేట్, అదనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల్లో హోలీ కార్యక్రమాల్లో రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ , అధికారులు సిబ్బందితో కలిసి స్వయంగా పాల్గొని అధికారులకు, సిబ్బందికి రంగులు పూసి, హోలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ...కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# సామాజిక ఐక్యతకు నిదర్శనంగా హోలీ

### -మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ -జిల్లా కేంద్రం లో ఘనంగా హోలీ సంబరాలు



**మెదక్ ( ప్రజాజ్యోతి ) మార్చి 03 :** శాంతికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక.. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే వేడుక ఈ రంగుల హోలీ పండుగ.. ప్రజల జీవితాలను సప్తవర్ణ శోభితం చేయాలని ఆకాంక్షిస్తూ బల్దియా మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో చిన్న పెద్ద తార తమ్యం లేకుండా యువత ఒకరి నొకరు రంగులు చల్లు కుంటూ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతాకాలం ముగిసి ప్రకృతి రంగు రంగుల పూలతో కళకళలాడే వసంత రుతువు ప్రారంభానికి సంకేతంగా ఈ హోలీ పండుగ సామాజిక ఐక్యతకు నిదర్శనమన్నారు. ముఖ్యంగా ఈ హోలీ పండుగను సామాజిక ఐక్యతకు నిదర్శనంగా భావిస్తారు. కుల మత, వర్గ భేదాలు లేకుండా ఆనందంతో ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఉల్లాసంగా ఈ పండుగను జరుపుకున్నారు .నాటి నుంచే హోలికా దహనం దీని ద్వారా చెడు, అహంకారం, అసూయ వంటి దుష్ప్రవర్తనలు దహించ బడతాయని పేర్కొన్నారు. హోలీకా దహనం తర్వాత ఆ బూడిదను పవిత్రంగా భావించి నుదుటి మీద తిలకంగా ధరించుకుంటారు. మరుసటి రోజైనా రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హర్షోత్సాహాలతో హోలీ జరుపుకున్నారు. ఈ సంబరాలలో తదితరులు ఉన్నారు.

# ఎడ్ల బజార్ వీరశైవ లింగాయత్ సమాజంఆధ్వర్యంలో కామ దహనం హోలీ సంబరాలు

### సమాజం అధ్యక్షులు గందిగేరాజు



**సదాశివపేట మార్చి 3 ప్రజాజ్యోతి:** వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ బజార్ వారి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు సమాజం అధ్యక్షులు గంధిగా రాజు ఆధ్వర్యంలో బసవేశ్వర మందిరం ప్రాంగణంలో బాస్వరాజ్ గురుస్వామి మంత్రోచ్ఛయాలతో కామ దహనం చేసి ఎడ్ల బజార్ సమాజం సభ్యులతో భజన కార్యక్రమం ద్వారా రంగులు సల్లుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ హోలీ సందర్భంగా ఉదయం నుండి కామ దహనం నుండి ప్రారంభమై భక్తి శ్రద్ధలతో నుండి భజన కార్యక్రమం ద్వారా పురవీధుల మీదుగా రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకోవడం జరిగిందని. పట్టణ ప్రజలకు. కుల బాంధవులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్. కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులువీరమహేందర్అద్వకేట్,సమాజసభ్యులురాచప్ప,రవేఎష్,రవి,సురేష్,శేఖర్,శేఖర్,సతీష్,రవణప్ప,షాబాద్,వీరన్న,మల్లేశం,గౌరీశంకర్,విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్,మల్లేశం,వీరు,వైద్యనాథ్,నర్సింల,నాగు,రాజు,సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# 22వ వార్డు జి టి ఆర్ వెంచర్ లో కామ దహనం హోలీ సంబరాలు



**సదాశివపేట మార్చి 3 ప్రజాజ్యోతి:** కాముని పున్నమ సందర్భంగా మంగళవారం 22వ వార్డు రాఘవేంద్ర నగర్. శ్రీరామ్నగర్. జి టి ఆర్ వెంచర్లో స్వాగత ద్వారం వద్ద ఉదయం నాలుగు గంటలకు కామ దహన కార్యక్రమం ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు వార్డ్ ఇంచార్జ్ సునంద రావు. జిటిఆర్ 1 గారెల తుల్జారాం ఆధ్వర్యంలో వార్డు ప్రజలతో హోలీ సంబరాలను డీజే ఆటపాటలతో ఉట్టిలను కొట్టుకుంటూ రంగులను పూసుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దల్లు మల్లన్న. నర్సింలు. చరణ్. మల్లేశం చోటు సలీం . జున్ను. రాజ్కరణ్ రవీందర్ రెడ్డి. చాపల రవి .రాజు. పవన్.పుండరీకం. రాములు. తదితరులు పాల్గొన్నారు.

# నాగ్సన్పల్లిగ్రామాలలో ఘనంగాహోలీ సంబరాలు

### గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్



**సదాశివపేట మార్చి 3 ప్రజాజ్యోతి:** మండలం నాగ్సాన్పల్లి గ్రామంలో . సర్పంచ్ కాశీపురం రవికుమార్ అధ్వరంలో మంగళవారం ఉదయం నాలుగు గంటలకు కామ దహనం చేసి గ్రామ ప్రజలతో ఉత్సవాల మధ్య రంగులు వేసుకుంటూ ఘనంగా హోలీ సంబరాల జరుపుకున్నారు. సర్పంచ్ రవి మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారం కాముని పున్నమ్మ సందర్భంగా గ్రామంలో ప్రధాన కూడలి వద్ద కట్టెలు పిడకలు పేర్చి మంత్రోత్సవాల మధ్య కామ దహనం చేసి ఆనందోత్సవాల మధ్య ఒక్కరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ వార్డు మెంబర్లు రవి లతా సుమిత్ర. మంగమ్మ నర్సింలు సుధా నరసింహ గౌడ్ మాజీ సర్పంచ్ . మాజీ ఉపసర్పంచ్ యువకులు నాయకులు.

# వైభవంగా లక్ష పుష్పార్చన



**కొల్చారం (ప్రజాజ్యోతి ):** పైతర గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సహిత సన్నిధిలో శ్రీ మాధవానంద స్వామి ఆదేశానుసారంగా మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. పాలాభిషేకం శివ కళ్యాణం మొదలైన కార్యక్రమంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి ,సర్పంచ్ రవితేజ రెడ్డి, మురళి గౌడ్ ,మల్లేశం , సాయిలు ,బోయిని నరసింహులు, రాజు, శివకుమార్, గోవింద్ గారి ఫ్యామిలీ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ లో ఘనంగా హోలీ సంబరాలు

**సర్పంచ్ పురం అధ్యక్షుడు సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్.**

**సదాశివపేట మార్చ్ 3 ప్రజాజ్యోతి:**
వెంకటాపూర్ గ్రామంలో హోలీ పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్. సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండుగ సంబరాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఉదయం నాలుగు గంటలకు కాముని కాల్చి అనంతరం గ్రామంలో డప్పు వాయిదాలతో ఆట పాటలు ద్వారా హోలీ పండుగ అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. హోలీ సంబరాలలో మాజీ సర్పంచ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు, దుర్గంబోయిని కృష్ణ. గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ గ్రామ పెద్దలు మరియు వార్డు సభ్యులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఏడుపాయల ఆలయం మూసివేత



**మెదక్,పాపన్నపేట (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 03:**
చంద్రగ్రహణం నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని మంగళవారం ఉదయం 6 గంటలకు వేకువ జామున 5 గంటలకు అమ్మవారికి అభిషేకం, అలంకరణ నిర్వహించిన అనంతరం ఆలయాన్ని మూసివేసారు. బుధవారం వేకువ జామునే ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం ఉదయం 8 గంటల నుంచి అమ్మవారి పునర్దర్శనం కొనసాగుతుందని ఆలయ అర్చకులు పార్థివ శర్మ పేర్కొన్నారు.సిబ్బంది మధు సుదన్ రెడ్డి,యాదగిరి, సాయి బాబా, నర్సిములు, భక్తులు సురేష్ గౌడ్, నరేష్ తదితరులు ఉన్నారు.

## బీసీలు రాజకీయంగా ఎదగాలి

**అందోల్ బీసీ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ ముదిరాజ్**

**ప్రజా జ్యోతి రేగోడు ( మార్చ్ 3):**
బీసీ జాతీయ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ర్యాగ అరుణ్ గారిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసిన బిసి ఆందోల్ నియోజకవర్గ అధ్యక్షులు రాజశేఖర్ తాలూకా స్థాయిలో బీసీలకు అన్ని రకాలుగా సౌకర్యాలు కలిగించాలని రాజకీయాల్లో జనాభా ప్రతిపదికన బీసీలకు హక్కులు కల్పించాలని తెలిపినట్లు అందోల్ తాలూకా బిసి సంఘం అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ నాయకులు తెలుగు శ్రీనివాస్,బాపట్ల బీసీ నాయకులు రామ బ్రహ్మంబీసీలు అందరూ ఐకమత్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని బీసీ రిజర్వేషన్ కార్యాచరణ గురించి రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో బీసీలందరూ ఐక్యమత్యంగా ఉండి పోరాడాలని బీసీలకు అన్ని పార్టీలు తగిన ప్రాధాన్యత ఇచ్చి టికెట్స్ ఇవ్వాలని చర్చించడం జరిగింది.



# మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రేణుక చిరు ఆధ్వర్యంలో బిట్ల ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు



**సదాశివపేట మార్చి 3 ప్రజాజ్యోతి:**
18వ వార్డు కౌన్సిలర్ నికిత పతి పతి బిట్ల ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక పతిచిరు ఆధ్వర్యంలో శాలువ పూలమాలతో సన్మానించి జన్మదినకేక్ కట్ చేయించి మిఠాయి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చిరు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. బిట్ల నిఖిత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ కౌన్సిలర్లు సజ్జ, నర్సింలు, మిలిగిరిపేట సర్పంచ్ షాబుద్దీన్, కలీమ్ ఖురేషి, విష్ణువర్ధన్ రెడ్డి, వసీం భాయ్, కోడూరు శరత్ చంద్ర, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, ఈశ్వర్ మార్కండేయ మందిర చైర్మన్ వెంకన్న బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొనాలని పులి మామిడి రాజుకుఆహ్వానం

**.సదాశివపేట మార్చి 3 ప్రజాజ్యోతి:**
పట్టణంలోని ఆరో వార్డు నగర్ కాలనీలోని ఈ పంచముఖ ఆంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు గురు గులనాగరాజు వారి సభ్యులు సదాశివ పేట పట్టణంలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి రాజు నివాస గృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అంద జేసి ఆహ్వానించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి దైవ కృపలోని ప్రజలు సుభిక్షమని అలాంటి. ధార్మిక ఉత్సవాల్లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములు. బాలయ్య. శ్రీనివాస్.



దోమల రవి. మున్నూరు రాజు. ఆటి పాముల నందు తదితరులు పాల్గొన్నారు.

# పైతరలో వైభవంగా రథోత్సవం

**రమణీయంగా సాగిన మల్లికార్జున స్వామి రథోత్సవ ఊరేగింపు**

**యేల్లు గారి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు బంతిపూలతో విశేషంగా అలంకరణ**



**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 03 :**
శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున పైతర గ్రామంలో రథోత్సవం ఊరేగింపు రమణీయంగా సాగింది. రథోత్సవం అలంకరణ గ్రామానికి చెందిన ఎల్లుగారి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు బంతిపూలతో విశేషంగా అలంకరణ చేశారు. అనంతరం పల్లకిపై ఊరేగింపుగా ఆలయ ఆవరణలోని స్వామి వార్లను రథంపై కొలువుదీర్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తిపాఠీ ఆచార్య, రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాదవానంధ సరస్వతి స్వామి పర్యవేక్షణలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథం వద్ద టెంకాయలు, గుమ్మడి కాయలు కొట్టిన తరువాత సాంప్రదాయ బద్దంగా రథోత్సవానికి నైవేద్యం సమర్పించి, రథాన్ని ముందుకు లాగారు. రథంపై మల్లికార్జున స్వామి వార్లను విహరించగా భక్తులు దర్శించుకొని పెద్ద ఎత్తున గోవింద నామస్మరణలు చేస్తూ గ్రామస్తులు నీళ్ల సాకలు పెడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్ల నడుమ, శివసత్తుల పూనకాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ భానుప్రకాష్ రెడ్డి, కోశాధికారి కుమ్మరి శివకుమార్,చంద్ర శేఖర్ రెడ్డి, సభ్యులు మాడబోయిన మల్లేశం, శేఖర్, లక్ష్మీనారాయణ, భూమయ్య, అంతయ్య, రాజు, నర్సింలు, కార్తీక్ రాజు, సాయిలు, సంతు, మల్లేశం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు

**అల్లాదుర్గం మార్చి 06 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికి ఒకరు ఆప్యాయంగా రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో హోలీ సంబరాలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. స్థానిక కాన్సిరాం నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం ఆధ్వర్యంలో చిన్నారులు, యువకులు, పెద్దలతో కలిసి ఉత్సాహంగా, పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు.



# హోలీ సంబరాల్లో ఎస్పీ, అదనపు ఎస్పీ





**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 03:**
మెదక్ జిల్లా క్యాంపు కార్యాలయంలో హోలీ పండుగను పురస్కరిం చుకుని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు, సిబ్బంది పరస్పరం రంగులు చల్లుకొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంసాదాసీదాగా, స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ శైలందర్, ఎసైలు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం సమావేశంలో మెదక్ కలెక్టర్ ప్రతిమాసింగ్



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి ) మార్చి 03 :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" అమలుపై హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జిల్లాల కలెక్టర్లతో జరుగుతున్న సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు.సచివాలయంలో కలెక్టర్ల సదస్సు. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు సమావేశంలో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు .గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి. ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రా యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలన్నారు.తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి.99 రోజులు ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని జిల్లా కలెక్టర్ లకు ముఖ్యమంత్రి సూచించారు.



# సామాజిక ఐక్యతకు నిదర్శనంగా హోలీ రేగోడు లో ఘనంగా హోలీ సంబరాలు



**రేగోడు ( ప్రజాజ్యోతి ) మార్చి 03 :**
శాంతికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక.. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే వేడుక ఈ రంగుల హోలీ పండుగ.. ప్రజల జీవితాలను సప్తవర్ణ శోభితం చేయాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో చిన్న పెద్ద తార తమ్యం లేకుండా యువత ఒకరి నొకరు రంగులు చల్లు కుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతాకాలం ముగిసి ప్రకృతి రంగు రంగుల పూలతో కళకళలాడే వసంత రుతువు ప్రారంభానికి సంకేతంగా ఈ హోలీ పండుగ సామాజిక ఐక్యతకు నిదర్శనమన్నారు. ముఖ్యంగా ఈ హోలీ పండుగను సామాజిక ఐక్యతకు నిదర్శనంగా భావిస్తారు. కుల మత, వర్గ భేదాలు లేకుండా ఆనందంతో ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఉల్లాసంగా ఈ పండుగను జరుపుకున్నారు .నాటి నుంచే హోలికా దహనం దీని ద్వారా చెడు, అహంకారం, అసూయ వంటి దుష్ప్రవర్తనలు దహించ బడతాయని పేర్కొన్నారు. హోలీకా దహనం తర్వాత ఆ బూడిదను పవిత్రంగా భావించి నుదుటి మీద తిలకంగా ధరించుకుంటారు. మరుసటి రోజైనా రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హర్షోత్సాహాలతో హోలీ జరుపుకున్నారు.ఈ సంబరాలలో తదితరులు ఉన్నారు.

# విజేత హై స్కూల్ లో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహణ

**కల్హేర్/ నారాయణఖేడ్,**
**మార్చి 3: ప్రజా జ్యోతి:**
సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గ నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్లో హోలీ పండుగను పురస్కరించుకుని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి హోలీ సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. పండుగ ప్రాముఖ్యతను వివరించిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. హోలీ పండుగ స్నేహభావం, ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. ప్రతి పండుగను పరస్పర గౌరవం, సోదరభావంతో జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణలో రంగుల హోలీతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థుల ప్రతిభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి పాల్గొని పండుగ ఆనందాన్ని మరింత రెట్టింపు చేశారు.





## అక్కన్నపేట రైల్వేస్టేషన్లో అజంతా నిలుపుదల కోసం రైల్వే జిఎం ను కలిసిన ఎంపీ

### అజంత ఎక్స్ప్రెస్ ప్రయాణికుల కష్టాలు తీరుతాయి

### రాష్ట్ర బిజెపికౌన్సిల్ సభ్యులు రాగి రాములు



రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 3
మెదక్ ఎంపీ రఘునందన్ రావు సౌత్ జోన్ రైల్వే మేనేజర్ ను కలుసుకొని అక్కన్నపేట రైల్వే స్టేషన్ మరియు రైల్వే ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారని రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు రాగిరాములు అన్నాడు ఒక ప్రకటనలో పేర్కొంటూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు అక్కన్నపేట రైల్వేస్టేషన్లో అజంతా ఎక్స్ప్రెస్ ఆగాలని ఆపాలని జనరల్ మేనేజర్ ను కోరినట్లు అయిన తెలిపారు ఆయనకు మేనేజర్ అజంతను ఆపడానికి పూర్తిగా సహకరిస్తానని తెలిపాడని ఎంపీ అక్కన్నపేట ప్రజల కోసం ఆపడానికి చేసిన కృషికి అక్కన్నపేట ప్రజలు మరియు ఈ ప్రాంత ప్రజలు ప్రయాణికులు ఎంతో రుణపడి ఉంటారని ఆయన అన్నారు ఎంపీ ప్రజల కోసం వారి సౌకర్యాల కోసం చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అయినా అన్నారు

## ఇస్నాపూర్ మున్సిపాలిటీ 8 వార్డు కౌన్సిలర్ మాధవి సభ్యత్వం రద్దు



సంగారెడ్డి జిల్లా :
ఇస్నాపూర్ మున్సిపాలిటీ 8 వార్డు కౌన్సిలర్ మాధవి సభ్యత్వాన్ని రద్దు చేసిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ విప్ ధిక్కరణ చేసినందుకు గాను చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్. ఎన్నికల నిభందనలు ఉల్లాంఘిస్తూ విప్ ను దిక్కరించినందుకు గాను చర్యలు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ 8 వ వార్డు కౌన్సిలర్ పటోళ్ళ మాధవి నరేందర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఎన్నికల అధికారి ఆదేశాలు. ఎప్పటికి ధర్మానిదే పై చేయి అంటూ కాంగ్రెస్ కార్యకర్తల హర్షం వ్యక్తం.

## పెద్దవంగరలో ఘనంగా హోలీ సంబరాలు

పెద్దవంగర మర్చి 3 (ప్రజాజ్యోతి):
పెద్దవంగర మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో రంగులు నిండాలని ఈ పండు గను ఆనందోత్సాహాల మధ్య చిన్నా పెద్దా తేడా లేకుండా పాల్గొన్నారు. పెద్దవంగర లోని శ్రీ శ్రీ వెంకటేశ్వర యూత్ అసోసియేషన్, మిత్రమండలి ఆధ్వర్యంలో యూత్ సభ్యులతో కలిసి హోలీ ఆడారు. మన్మథుని పరాకాష్టకు పరమ శివుడు ఆగ్రహరూపం దాల్చిన సంద ర్భంగా కాముడిని దహనం చేసిన రోజుగా కామదహనం జరుపుకుం టారు కావున ప్రజలకు అంతా మంచి జరగాలని వేడుకున్నారు.


## జూనియర్లపై సీనియర్ల విద్యార్థుల దాడి

మరిపెడ,మార్చి3(ప్రజాజ్యోతి):మరిపెడ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.ఈ సంఘటనలో ఐదుగురు జూనియర్ విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం.వివరాల ప్రకారం, హాస్టల్ ప్రాంగణంలో జరిగిన చిన్న వివాదం తలెత్తి, అది తీవ్ర రూపం దాల్చడంతో సీనియర్ విద్యార్థులు జూనియర్లపై దాడికి పాల్పడ్డారని తెలుస్తోంది.ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నాకు దిగారు. దాడికి పాల్పడ్డ విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కరాటేలో విద్యార్థినిల ఉత్తమ ప్రతిభ

గార్ల మార్చి 3 ( ప్రజా జ్యోతి ):ఖమ్మం జిల్లా వి.ఎం. బంజర లో జరిగిన 13 వ శ్రీకాంత్ మెమోరియల్ కరాటే ఛాంపియన్ షిప్ - 2026 (ఎఫ్ ఎస్ ఎస్ కె ఐ) అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా ఖమ్మం డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో గార్ల పట్టణానికి చెందిన వల్లపుదాసు వెంకటేశ్వర్లు కుమార్తె స్పందన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతుంది.

## చంద్రగ్రహణం ముగిసిన తర్వాత ఏం దానం చేస్తే పుణ్యం దక్కుతుంది





కల్చ ర్. 3.మార్చి. ట(ప్రజా జ్యోతిః
చంద్రగ్రహణం మార్చి 3న సంభవిస్తుంది. చంద్రగ్రహణం మధ్యాహ్నం 3:20 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6:48 గంటలకు ముగుస్తుంది. మతపరమైన, పౌరాణిక నమ్మకాల ప్రకారం, గ్రహణ కాలం చాలా సున్నితమైన, ప్రభావవంతమైన సమయంగా పరిగణిస్తారు. గ్రహణ సమయంలో వాతావరణ శక్తిలో మార్పు ఉంటుందని, దీని కారణంగా ప్రతికూలత పెరుగుతుందని చెబుతుంటారు.ముఖ్యంగా చంద్రగ్రహణం తర్వాత స్నానం చేయడం, దానం చేయడం పుణ్యప్రదంగా పరిగణిస్తారు. ఇది మానసిక అశాంతి, ప్రతికూలత, బాధలను తగ్గిస్తుందని, కుటుంబంలో ఆనందం, శాంతిని కొనసాగిస్తుందని నమ్ముతారు. గ్రహణం విడుపు స్నానం సాయంత్రం 6 గంటల 48 నిమిషాల తర్వాత చేయాలి. ఇంటిని కూడా శుభ్రం చేసుకోవాలని శాస్త్రాలు చేయాలి.పౌరాణిక నమ్మకాల ప్రకారం, చంద్రగ్రహణం తర్వాత గంగా జలం కలిపిన నీటితో స్నానం చేయడం శుభప్రదంగా పరిగణిస్తారు. వీలైతే పవిత్ర నదిలో స్నానం చేయడం ఇంకా మంచిది. స్నానం చేసిన తర్వాత శుభ్రమైన బట్టలు ధరించి దేవుడిని స్మరించాలి. దీని తర్వాత మాత్రమే దానం చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ ఆచారం శారీరక, మానసిక శుద్ధిని సూచిస్తుంది.చంద్రుడు తెలుపు రంగు, సున్నితమైన స్వభావానికి సూచికగా చెబుతుంటారు. అందువల్ల చంద్రగ్రహణం తర్వాత తెల్లని వస్తువులను దానం చేయడం చాలా ఫలవంతమైనదిగా అంటారు. బాధలను తగ్గించడానికి బియ్యం దానం చేస్తారు. బియ్యం దానం చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, కుటుంబ జీవితంలో సామరస్యాన్ని కాపాడుతుందని మత విశ్వాసం.పాలు, పెరుగు, ఇతర తెల్లటి పదార్థాలను పవిత్రంగా పరిగణిస్తారు. గ్రహణం తర్వాత వాటిని దానం చేయడం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుంది. ఇంటికి సానుకూలత వస్తుంది. అవసరమైన వారికి పాలు లేదా పాల ఉత్పత్తులను దానం చేయడం చాలా పుణ్యప్రదంగా పరిగణిస్తారు.తెల్లని బట్టలు స్వచ్ఛత, సరళతకు చిహ్నంగా భావిస్తారు. చంద్రగ్రహణం తర్వాత తెల్లని బట్టలు దానం చేయడం వల్ల చంద్రుని ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతారు. ఇంకా వెండిని చంద్రునితో సంబంధం కలిగి ఉన్నట్లుగా కూడా భావిస్తారు. మీ స్తోమతను బట్టి వెండి నాణెం లేదా చిన్న వెండి నగలను దానం చేయడం కూడా శుభమే.గ్రహణం తర్వాత ఆహారం, తీపి పదార్థాల దానం ఉత్తమమైనదిగా పరిగణిస్తారు. ముఖ్యంగా తెల్లటి తీపి పదార్థాలను దానం చేయడం శుభం. దీనివల్ల ఇంట్లో ఆహారం, సంపద పెరుగుతుందని, పేదరికం తొలగిపోతుందని నమ్ముతారు. పేదలకు ఆహారం పెట్టడం అతిపెద్ద దానంగా చెబుతారు. ఇది అనేక ప్రయోజనాలను ఇస్తుంది. మత సంప్రదాయాల ప్రకారం, దానం ఎల్లప్పుడూ భక్తి, వినయం, సామర్థ్యం ప్రకారం చేయాలి. ప్రదర్శన కోసం చేసే దానం ఆశించిన ఫలితాలను ఇవ్వదు. అయితే నిజమైన హృదయంతో చేసే చిన్న దానం కూడా చాలా పుణ్యం దక్కేలా చేస్తుంది.చంద్రగ్రహణం ముగిసిన తర్వాత ఒక రొట్టెను తీసుకొని ఆవుకు తినిపించండి. రాత్రిపూట ఇది సాధ్యం కాకపోతే ఉదయం తినిపించండి. అలా చేయడం వల్ల గ్రహణం దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చు సన్మార్గము భక్తి భావంతో మంచిని ఎన్నుకొని సకల శుభాలు కలగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను.

## విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా

# భాషా నైపుణ్యాలు పెరుగుతాయి

### ఇస్మాలప్ప ప్రముఖ న్యాయవాది




జహీరాబాద్ మార్చ్ 03(ప్రజా జ్యోతి న్యూస్)
విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా వారి తెలుగు, ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు పెరుగుతాయని డి.ఇస్మాలప్ప ప్రముఖ న్యాయవాది అన్నారు. సోమవారం హోతీ-కె బాలికల గురుకులంలో గత నెల 24 న మాజీ మంత్రివర్యులు జె గీత రెడ్డి తల్లి ఈశ్వరి బాయి వర్ధంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు "మహనీయుల స్ఫూర్తి తో ముందుకు సాగాలి" అనే శీర్షిక పై వ్యాస రచన పోటీలు నిర్వహించి, గెలిపొందిన విద్యార్థు లకు నిఘంటువులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థు లకు నిఘంటువుల చదవడం ద్వారా వారి భాషా పరిజ్ఞానాన్ని పెంపొందడానికి ఉపయోగ పడతాయని, విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా వారి తెలుగు మరియు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు పెరుగుతా యన్నారు. క్లిష్టమైన పదాలకు అర్థాలు తెలుసుకోవడానికి ఉపాధ్యాయుల పై ఆధార పడకుండా, విద్యార్థులు సొంతంగా నేర్చుకునే అలవాటు పెరుగడమే కాకుండా డిక్షనరీలను క్రమం తప్పకుండా వాడటం వల్ల విద్యార్థుల పదజాలం గణనీయంగా మెరుగుపడు తుందని అన్నారు. విద్యార్థులు మహనీయు లైన భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భరత దేశానికి దేవుడు లేకుంటే మన పిల్లలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు చదువు ఉండేది కాదు ఈ రోజు చదువు ఆ దేవుడు లేకుంటే మన పేదల బ్రతుకులు చాల గొరంగా ఉండేవి చదువుకొని ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మక్తబాయి చశీదు, కుమార్, శ్రీనివాస్ గురు కులం మాథ్స్ ఉపన్యాసకులు నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.